# సృజన బడి పత్రిక

2007-08

ప్రభుత్వ ఉన్నత పాఠశాల,
శాలిబండ,
హైదరాబాదు.

## మన పాఠశాల

**బోధనా సిబ్బంది.**

1. శ్రీమతి. టి.మంజుల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు. స్కూలు అసిస్టెంటు (జీవశాస్త్రం)
2. శ్రీ. జే.వి.జి.కే.శర్మ స్కూ.అ. (గణితం)
3. శ్రీమతి. పి.సి.విజయలక్ష్మి స్కూ.అ. (గణితం)
4. శ్రీమతి.యు.పద్మశ్రీ స్కూ.అ. (ఆంగ్లం)
5. శ్రీ. ఎస్.సోమేశ్వర రావు స్కూ.అ. (క్రీడలు)
6. శ్రీ.వి.రమాకాంత రావు స్కూ.అ. (భౌతిక శా.)
7. శ్రీ.ఎస్.కే.సుదర్శన్ స్కూ.అ. (తెలుగు)
8. శ్రీ.ఆర్.బ్రహ్మప్రసాద్ హిందీ పండితులు గ్రేడు-2
9. శ్రీ.కే.కే.వేంకట శర్మ తెలుగు పండితులు గ్రేడు-2
10. శ్రీమతి ఎస్. పరమేశ్వరి ఎస్.జి.టి.
11. శ్రీమతి వి.జయలక్ష్మి ఎస్.జి.టి.

**బోధనేతర సిబ్బంది.**


1. శ్రీ. వి.బి.చక్రవర్తి జూనియర్ అసిస్టెంటు
2. శ్రీ. మొహమ్మద్ యూసుఫ్ ఆఫీసు సబార్డినేటు
3. శ్రీ. మొహమ్మద్ హనీఫ్ ఆఫీసు సబార్డినేటు

**విద్యార్థి వర్గం.**

1.జే.సనిల్ తొమ్మిది -స్కూలు ప్యూపిల్ లీడరు
2.బి.అర్జున్ ఎనిమిది -స్కూలు వైస్ ప్యూపిల్ లీడరు
3.టి.రోహిణి తొమ్మిది -కెప్టెన్ గ్రూపు-ఎ
4.జే.స్వప్న తొమ్మిది -కెప్టెన్ గ్రూపు-బి
5.ఎం.మండేలా తొమ్మిది -కెప్టెన్ గ్రూపు-సి
6.జి.శ్యాం తొమ్మిది -కెప్టెన్ గ్రూపు-డి
7.ఆర్.అశోక్‌కుమార్ ఎనిమిది -వైస్ కెప్టెన్ గ్రూపు-ఎ
8.కే.సంధ్య ఎనిమిది -వైస్ కెప్టెన్ గ్రూపు-బి
9.ఎస్.శ్రావణి ఎనిమిది -వైస్ కెప్టెన్ గ్రూపు-సి
10.భాను సుప్రియ ఎనిమిది -వైస్ కెప్టెన్ గ్రూపు-డి
11.మొత్తం దాదాపు 200 మంది విద్యార్థులు



ఎస్.శ్రావణి 8 గ్రూపు సి




## పదవతరగతి మార్చి - 2008 ఫలితాలు

మొత్తం పరీక్ష రాసిన విద్యార్థులు - 27
ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు - 20
ఉత్తీర్ణత శాతం - 74.03
మొదటి తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు - 8
రెండవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు - 6
మూడవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు - 6
మొదటి స్థానం - కే.రజితాదేవి - 476
రెండవ స్థానం - సి.హెచ్. లక్ష్మీనాగసాయిలలిత - 459
మూడవ స్థానం - సి.హెచ్.చంద్రశేఖర్ - 453


**అన్నం తినేది మనిషి బ్రతకడానికి.బడి ఉన్నది చదివి ఎదగడానికి.**ఎం.మండేలా సిగ్రూపు

# పాఠశాల సంవత్సర నివేదిక (2007-2008)

2007 - 08 విద్యాసంవత్సరం జూన్ 12 తో ప్రారంభమైంది. ప్రారంభమైన నాటి నుండే సరయిన ప్రణాళికలతో ఏ ఒడిదుడుకులు లేకుండా ముందుకు సాగి ఎన్నో ఘనవిజయాలు తన ఖాతాలో ప్రతిసంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం నింపుకున్నది మన పాఠశాల.

ఈ సంవత్సరం 6వ తరగతిలో 10 మంది, 8వ తరగతిలో 24 మంది కొత్త విద్యార్థులతో కలిపి మొత్తం 125 మంది విద్యార్థులు ప్రస్తుతం పాఠశాలలో ఉన్నారు. ఇన్‌ఛార్జ్ హెడ్ మిస్ట్రెస్ గా నాతో కలిపి 10 మంది టీచర్స్, ఒక జూనియర్ అసిస్టెంట్, ఇద్దరు ఆఫీస్ సబార్డినేట్స్ ప్రస్తుతం పనిచేస్తున్నారు.

ఇక గతసంవత్సరం (2006-07) ఎస్.ఎస్.సి. ఫలితాల్ని చూస్తే 36 మంది విద్యార్థులలో 8 మంది మొదటి తరగతిలో, 8 మంది రెండవ తరగతిలో, ఇద్దరు మూడవ తరగతిలో మొత్తంగా 18 మంది ఉత్తీర్ణత సాధించి బహదూర్ పురా మండలంలో 50శాతం ఫలితాలతో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రథమస్థానాన్ని పొందాము.



అదే విధంగా ఈ సంవత్సరంలో కూడా తరగతి వారీగా సంవత్సర ప్రణాళికలను పెట్టుకుని ముందుకు నడవడమే కాకుండా పదవ తరగతి విద్యార్థులకి జూన్ నుండే ప్రత్యేక తరగతులు తీసుకోవడం జరిగింది.

ఈ సంవత్సరం వైజ్ఞానిక ప్రదర్శనల విషయానికి వస్తే మన ఉపాధ్యాయుల సహకారంతో డివిజినల్ స్థాయిలో, ఎన్.జి.సి. సైన్స్ ఫెయిర్‌లో మొదటి, రెండవ స్థానాలు, మండల స్థాయిలో "ఫుడ్ అండ్ అగ్రికల్చర్" విషయానికి మొదటి బహుమతి రావడంతో పాటు జిల్లా స్థాయిలో అర్హత సంపాదించింది.

జాతీయపండుగలైన పంద్రాగస్టు, ఛబ్బీస్ జనవరిలు ఎంతో ఘనంగా జరుపుకోవడమే కాకుండా, పద్నాలుగు నవంబరు చాచా నెహ్రూ జన్మదినం రోజున కూడా జండా ఎగురవేసాం. ఆ సందర్భంగా బహదూర్ మండల స్థాయిలో 6,7 వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన కార్యక్రమాలలో పాటల పోటీలో రెండవ బహుమతిని పొందాం.

అంతే కాకుండా హైదరాబాదులో బాంబు దాడులకు వ్యతిరేకంగా ఒక స్వచ్ఛందసేవా సంస్థ జరిపిన కార్యక్రమంలో మన పాఠశాల విద్యార్థులు డి.వికాస్ పదవతరగతి, పి.గణేశ్ ఏడవతరగతి లు చేసిన వ్యాఖ్యలు వారి ఉన్నతమైన ఆలోచనాసరళిని తెలియజేసాయి. ఆ విధంగా నిర్వాహకుల దృష్టిని ఆకర్షించి వారు జిల్లా మొత్తంగా జరిపిన సమీక్షాసదస్సులో సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం చేజిక్కించుకున్నారు. అదే కార్యక్రమంలో మన ఉపాధ్యాయుల పాత్ర కూడా నిర్వాహకుల ఆదరణకు పాత్రమైంది.

క్రీడలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అంతరపాఠశాలల నెట్ బాల్ అంశంలో అండర్14, అండర్17 బాలుర బాలికల విభాగంలో మన పిల్లలు ద్వితీయస్థానం కైవసం చేసుకున్నారు. అలాగే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో జరిగిన పోటీలో రెండవ స్థానాన్ని, రాష్ట్రస్థాయి అంతరజిల్లా పాఠశాల క్రీడలు (మహబూబ్ నగర్) అండర్14 నెట్‌బాల్‌లో నలుగురు, హైదరాబాదులో నిర్వహించిన రాష్ట్రస్థాయి అంతరజిల్లా పాఠశాల అండర్17 అంశంలో నలుగురు బాలురు, నలుగురు బాలికలు ప్రాతినిధ్యం వహించారు.

ఈ సంవత్సరంలో మొదటగా చెప్పుకోవాల్సిన విషయం 26 జనవరి నాడు ఢిల్లీలో రాష్ట్రపతి ఎదురుగా జరిగిన కవాతులో భాగంగా జరిగిన బంజారా నృత్యంలో మన విద్యార్థులు 12 మందికి స్థానం దక్కడం. వచ్చిన

**విశ్రాంతితో దొరికే ఆనందం కష్టపడి పని చేసే వాడు మాత్రమే పొందగలుగుతాడు.**

అవకాశాన్ని పూర్తిగా ఉపయోగించుకుని వారు, వారికి ఎస్కార్టు టీచరుగా శ్రీమతి మహలక్ష్మిగారు ఆ వేడుకల్లో పాల్గొనడం మనకు గర్వకారణం.

ఈ సంవత్సరం మనం సాధించిన మరో అంశం విద్యార్థులను గ్రూపులవారీగా ఏర్పాటు చేసి వారిలో సృజనాత్మకతను, పోటీ తత్త్వాన్ని పెంపొందించడానికి ప్రయత్నించడం. నాలుగు గ్రూపులకు ఎన్నికల ద్వారా స్కూల్ పీపుల్ లీడర్‌ను,వైస్ లీడర్ను, గ్రూపులవారీ కెప్టెన్లు, వైస్ కెప్టెన్ల ను ఏర్పాటు చేసుకున్నాం. ప్రతి శనివారం ఒక కార్యక్రమాన్ని చేసుకోవడానికి ప్రయత్నం చేసాం.

ఇదే కాకుండా అర్ధవార్షిక పరీక్షల తరువాత విద్యార్థులకు సమగ్ర అభివృద్ధిపై అవగాహన కల్పించడం,ఉత్తమ ఫలితాల సాధన కోసం పాయింట్ల పద్ధతిని ప్రవేశపెట్టుకున్నాం. దీని ఆధారంగా మంచి అభివృద్ధిని సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా కంప్యూటర్ విద్యను అందించే ప్రయత్నం చేపట్టాము.

మన పాఠశాలలో చేరడానికి పిల్లల్ని ఆకర్షించడం కోసం మనం ఏర్పాటు చేసుకున్న గ్రూపుల మధ్య పోటీ ఏర్పాటు చేసి క్యాలెండర్లు, కరపత్రాలు, పోస్టర్లు తయారుచేసుకున్నాం. పిల్లలు దీనిలో ఉత్సాహంగా పాల్గొనడం మా ప్రయత్నం సరైన దిశలో సాగుతున్నదన్న నమ్మకాన్ని కలిగిస్తున్నది. దీనికి సరిపోయినట్లు ఆ క్యాలండర్లు, పోస్టరులతో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలిసి మాట్లాడితే అడ్మిషన్లు పెరుగుతాయనే నమ్మకం కలుగుతున్నది.

ఇలా ఎన్నెన్నో విజయాలు ఈ సంవత్సరం మన పాఠశాల సొంతం అయ్యాయి. ఇవన్నీ సాధించడానికి నాకు సహకరించిన ఉపాధ్యాయులకు, కార్యాలయ సిబ్బందికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ, రాబోయే విద్యాసంవత్సరంలో కూడా మంచి ఫలితాలు సాధించాలని, ఎన్నో ప్రయోగాత్మక చర్యలు చేపట్టి మన పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తేవాలని ఆశిస్తూ, ఈ సంవత్సరం పదవతరగతి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించాలని అభిలషిస్తున్నాను.

**-- టి.మంజుల, ఇన్‌ఛార్జి హెడ్మిస్ట్రెస్,**

**(మార్చి - 17,2008, పదవతరగతి వీడ్కోలు, పాఠశాల దినోత్సవం సందర్భంగా చేసిన అధ్యక్షోపన్యాసం.)**

## పల్లెటూరు

అమాయకమైన పసివాడి మనసులో
పసిడి పంటలకు పుట్టినిల్లుగా
స్వచ్ఛమైన యేరులకు నెలవుగా
కన్నెపిల్ల మనసులో చల్లని గాలులతో
విరాజిల్లే మా ఊరు ఆ పల్లెటూరు
ఊరి మధ్యలో ఆరామం
చుట్టూతా పచ్చదనాలతో పంటపొలాలు
వాగులతో వంకలతో ఏ వంకా లేని
సెలయేళ్ళతో మావిచివుళ్ళతో
కోయిలల కుహూకుహూ స్వరాలతో
మంచితనం మూర్తీభవించిన జానపదులతో
తేటతెనుగు జానపద గీతాలతో
నాగరికతకు దూరంగా ఒదిగి ఉంటున్న ఊరు
పల్లెటూరు
పల్లెటూర్లే దేశానికి పట్టుకొమ్మలు
భవిష్యత్తుకు అవి ఆలంబనాలు.

**ఆర్.గిరి. 9 " ఎ "**

*Grate saying*

I do not agree with the big way of doing things. To me what matters is single person. To love a person we must come close to him. If we wait for numbers, then we will be lost in the numbers. Mother Theressa

Arise. awake. Stop not till the goal is reached.
Work incessamtly but don't be attached to it. Swamy Vivekananda.

**ప్రజల జీవితాన్ని ధనం నడిపిస్తుంది.ప్రజల తలరాతను విద్య మారుస్తుంది.** మురళీమోహన్, 9. సి గ్రూపు.

## సమయస్ఫూర్తి

అనగనగనగా రెండు కాకులు ఒకసారి నేను గొప్పంటే నేను గొప్పంటు పోట్లాడుకున్నాయి. ఎంతకూ తేల్చుకోలేక ఆ రెండూ ఒక ముసలికాకి దగ్గరకు వెళ్ళి "మాలో ఎవరు గొప్పో నువ్వే తేల్చు" అన్నాయి. అపుడు ఆ ముసలికాకి, "రేపు మీరు చెరో మూట కట్టి తెచ్చుకోండి. వాటిని కట్టుకొని ఎవరు ఎక్కువ ఎత్తుకు ఎగరతారో వారే గెలిచినట్టు, వారే గొప్ప . కాని చిన్న షరతు ఏది ఏమైనా పోటీ పూర్తి అయ్యేవరకు కింద దిగకూడదు" అన్నది. "మూటలో ఏం తెచ్చుకోవాలి" అనడిగాయి ఆ కాకులు రెండూ. "మీ ఇష్టం" అన్నది ముసలికాకి.

మరునటి రోజు పొద్దున్నే పోటీ. కాని వాన పడేటట్టు ఉంది. అయినా ఆ రెండూ తప్పకుండా గెలవాలనుకుని వాటి వాటి మూటలు తెచ్చుకుని వీపుకు కట్టుకున్నాయి. ముసలికాకి పర్యవేక్షణలో పోటీ మొదలైంది. రెండూ బాగా ఎగరడం మొదలుపెట్టాయి. ఇంతలోనే వాన మొదలైంది. కొంతసేపటికి దూది మూట కట్టుకున్న మొదటికాకి బరువు పెరగడంతో ఎగరలేక పోతూ అష్టకష్టాలు పడుతున్నది. అదే ఉప్పు మూట కట్టుకున్న రెండోకాకి మాత్రం ఇంకా వేగంతో పైపైకి ఎగరడం మొదలు పెట్టింది.

పిల్లలూ ముసలికాకి మిమ్మల్ని అడుగుతున్నది. మీ సహాయం కావాలట. మీరే తేల్చండి. గొప్ప ఎవరో.

**---- కె.స్వాతి 9 "బి"**

## ఇద్దరు కొడుకులు

అనగనగా ఒక ఊరులో ఒక బోను అనే పెద్దమనిషి ఉండేవాడు. అతనికి ఇద్దరు కొడుకులు. వారిద్దరు ఒకనాడు వాళ్ళ నాన్న దగ్గరికి వచ్చి,"నాన్నా, మనకు పొలం ఉందిగదా, అందులో నాకు సగం అన్నకు సగం ఇస్తావా". అన్నారు. అందుకు నాన్న "సరే అలాగే ఇస్తాను. అయితే ఇప్పుడు నా దగ్గర ఉన్న డబ్బులు ఇస్తాను. మీరు ఆ డబ్బును ఉపయోగించి మన ఇల్లు కళకళలాడేలా చేయాలి".అన్నాడు. అలాగే అని పెద్దవాడు తనకు వచ్చిన డబ్బుతో ఒక వజ్రం తీసుకుని వచ్చాడు. చిన్నవాడు మాత్రం ఒక కొవ్వొత్తిని తీసుకువచ్చి, దాన్ని వెలిగించి ఇంట్లో పెట్టాడు. దానితో ఇల్లంతా వెలుగుతో నిండిపోయింది. చిన్నవాడి తెలివిని మెచ్చుకుని తన ఆస్తినంతా అతనికే ఇచ్చివేసాడు బోను.

**కె.ప్రవీణ్ 6 "డి"**

## ఆరవతరగతి సైన్స్ ఫెయిర్

నవంబరు 2007 మొదటి పక్షంలో నిర్వహించిన ఆరవతరగతి సైన్స్ ఫెయిర్ లో "అక్రమాకార వస్తువుల ఘనపరిమాణం ఎలా కనుక్కుంటాం" అనే విషయాన్ని వివరించిన మునిరాంకు మొదటి ప్రైజు వచ్చింది. "నీటికి ఊర్ధ్వపీడనం కలద"ని వివరించిన లూర్దుమేరికి రెండవ ప్రైజు వచ్చింది.

## ఫేర్‌వెల్ పార్టీ

నాకు మొన్న జరుపుకున్న ఫేర్ వెల్ పార్టీ చాలా బాగా నచ్చింది. ఎందుకంటే మా స్కూల్ గవర్నమెంటు అయినా ప్రైవేటు స్కూల్ లో జరుపుకున్నట్లు చేసాము. అందరు చాలా చక్కగా డ్యాన్సులు, జోక్స్, పాటలు చాలా చక్కగా చేసారు. అందుకని పార్టీ చాలా నచ్చింది.

**పి.యోగేశ్వర్ 8 " ఎ "**

## *Don't suggest fools*

It was night. Winter season. Many animals were sleeping in the forest. But few monkeys were jumping from tree to tree as they had no warm house to live in. They were hungry also. They were shouting. They saw few worms flying from one end to the other end. While doing so they were spreading light. The monkeys thought that it is fire.

“Let all of us go towards fire and warmup. The cold is severe”. Monkeys spoke to each other. Nearly a bird was sitting in a corner. It said after hearing what monkeys spoke “Friends! It is not fire.” They didn’t like what the bird said. “Who told you? Who asked you to suggest? You are impertinent.” said one of the monkeys and killed the bird.

The bird cried, “Oh! God I did a mistake. I should not have suggested these fools.” and died.

------ **A.Vinodkumar - 9 - A (collection)**

**వృక్షసంపదను పెంచాలి. స్వచ్ఛతనే సాధించాలి.** **కె.ప్రవీణ్ 6 " డి "**

## చారిత్రక కట్టడాలు - ప్రాంతం -నిర్మించిన రాజులు(రాజవంశాలు)

| | | |
|---|---|---|
| మహాస్నానవాటిక | మొహెంజదారో | సింధునాగరికత ప్రజలు |
| నలంద విశ్వవిద్యాలయం | బీహార్ | కుమారగుప్తుడు (నిర్మాణం), హర్షుడు (అభివృద్ధి) |
| పంచపాండవరథాలు | మహాబలిపురం | మహేంద్రవర్మ, నరసింహ వర్మ |
| తీర దేవాలయము | మహాబలిపురం | రెండవ నరసింహవర్మ |
| జగన్నాథ అలయం | పూరి | గాంగేయ రాజవంశము |
| లింగరాజు ఆలయం | భువనేశ్వర్ | గాంగేయ రాజవంశము |
| మహాదేవాలయం | ఖజురహో | చందేల్ రాజపుత్రవంశము |
| హోయసాలేశ్వరాలయం | హళేబీడు | హోయసాల వంశము |
| బృహదీశ్వరాలయం | తంజావూరు | రాజరాజచోళుడు |
| కుతుబ్ మీనార్ | ఢిల్లీ | కుతుబుద్దీన్ ఐబక్, ఇల్ తుల్ మిష్ |
| ఆలమ్ దర్వాజా | | అల్లావుద్దీన్ ఖిల్జీ |
| అజంతా గుహలు | ఔరంగాబాద్ | గుప్తులు |
| ఎర్రకోట | ఢిల్లీ | షాజహాన్ |
| నెమలి రాజసింహాసనం | బ్రిటిష్ మ్యూజియం | షాజహాన్ |
| తాజ్ మహల్ | ఆగ్రా | షాజహాన్ |
| బులంద్ దర్వాజా | ఫతేపూర్ సిక్రి | అక్బర్ |
| జోథాబాయి భవనం | ఫతేపూర్ సిక్రి | అక్బర్ |
| ఇబాదత్ ఖానా | ఫతేపూర్ సిక్రి | అక్బర్ |
| ఫినిక్స్ ఆశ్రమం | దక్షిణాఫ్రికా | మహాత్మాగాంధీ |
| సత్యాగ్రహాశ్రమం | సబర్మతి నదీ తీరం | మహాత్మాగాంధీ |

**----సేకరణ - సి.హెచ్. ఉషారాణి, 9 - సి**

**నవ్వు టి.రోహిణి 9"ఎ "**

నాకు నచ్చింది నవ్వు
నవ్వుకు నచ్చాను నేను
నేను ఎప్పుడు నవ్వుతానో
నవ్వు నవ్వుతుంది.

**నడవడానికి బాట ఎంత అవసరమో**
**చదవడానికి బడి అంత అవసరం.**

**టి.పద్మ, తొమ్మిదవ తరగతి, సి గ్రూపు.**

**ఎంతటి రాజులకైనా**

**చదవడానికి పాఠశాల అవసరం.**

**డి.లూర్దు మేరి, ఆరవ తరగతి, సి గ్రూపు**

## ఏకాగ్రత ప్రభావము

ఒకసారి స్వామి వివేకానందులు మీరట్ వెళ్ళారు. ఆయనకు చదవడమంటే బాగా ఆసక్తి. అందువల్ల తన శిష్యుడైన అఖండానందుని ద్వారా పుస్తకాలు చదివేటందుకై తెప్పించుకునేవారు. ఒకే రోజులో పుస్తకం చదివేసి రెండవరోజు తిరిగి ఇచ్చేయటం వల్ల గ్రంథాలయాధికారి చాలా కోపగించాడు. అతడు శిష్యునితో "రోజూ పుస్తకాలు మార్చాలంటే నాకు చాలా ఇబ్బందిగా ఉంది. మీరి పుస్తకాలన్నీ చదువుతారా లేక ఊరికే పేజీలు తిరగేసి ఇస్తున్నారా" అని అడిగాడు. అఖండానందుడీ సంగతి వివేకానందులకు చెప్పగానే ఆయన స్వయంగా గ్రంథాలయానికి వచ్చి అధికారిని కలిసాడు. అతనితో "నేనే ఈ పుస్తకాలన్నీ తెప్పించి చదివాను. మీరు నన్ను ఇందులోనుంచి ఏ ప్రశ్న అయినా వేయవచ్చును" అన్నాడు. పుస్తకాలు చదివి అర్థం చేసుకునేందుకు చాలా సమయం పడుతుంది. అందువల్ల అతడు తన అనుమానం కొద్దీ వివేకానందులను అనేక ప్రశ్నలు వేశాడు. అయితే ఆయన ప్రతి ప్రశ్నకు సరైన సమాధానంతో పాటుగా ఆ ప్రశ్న ఏ పేజీలో నుంచి అడిగాడో కూడా ఠక్కున చెప్పాడు. వివేకానందుని అద్భుత జ్ఞాపకశక్తి చూసి చకితుడైన ఆ అధికారి "దీని వెనుకున్న రహస్యమే"మని అడిగాడు. దానికి స్వామి "చదువుకు ఏకాగ్రత అవసరం. ఏకాగ్రతకు ధ్యానం, ఇంద్రియనిగ్రహం అవసరం." అని బదులిచ్చాడు. "పిల్లలు ఏ రంగంలో పురోగమించాలన్నా రోజూ ధ్యానము, త్రాటకము అభ్యసించవలెను." అని జవాబిచ్చాడు.

**- సేకరణ - సి.హెచ్.చంద్రశేఖర్ ఎస్.ఎస్.సి.**

**నిదురపోయి కలగన్నాను బ్రతుకంతా సుందరమని, మేలుకొని కనుగొన్నాను బ్రతుకు పెద్దబాధ్యత అని. ఏ.సోని.9"డి"**

## జోక్స్

అపార్టమెంట్ లో ఉండే వాళ్ళంతా పిక్నిక్ కి సిద్ధమయ్యారు. గయ్యాళి ఆండాళ్ని, ఆమె భర్తని ఎవరూ పిలవలేదు. "పోనీలే పాపం వాళ్ళని రమ్మనండి" అన్నారెవరో గుంపులోంచి బస్సు బయలుదేరేముందు. ఒకరొకరుగా అంగీకరించారందరూ. ఆండాళ్ దంపతుల్ని పిల్వడానికి వెళ్ళింది సుబ్బులక్ష్మి. "మా ఆవిడ రాదు. నేను రాలేను" అన్నాడు ఆండాళ్ళు భర్త. సుబ్బులక్ష్మి గుచ్చిగుచ్చి అడిగితే, "మీరు వెళ్ళే బస్సు టైరు పంక్చరు కావాలని ఉదయమే మా ఆవిడ అర్చన చేయించింది" అని అసలు కారణం చెప్పాడు. **---- ఏ.శ్యామల, 8 - "డి"**



మమ్మల్ని తలకిందులుగా చూడండి



## జోక్

ఒరే బాబూ నీ వయసెంతరా. బడిలో అయితే ఆరు. బస్సులో అయితే మూడు. ---- **జి.రాజేశ్వరి - 9 - "ఎ"**

**చిన్న పొరపాటే కదా అని నిర్లక్ష్యం తగదు. పెద్దఓడను ముంచివేయడానికి చిన్నరంధ్రం చాలు.**

### *Please don't read this*

What is this? I have told you not to read but still, you started reading. Probably you haven't understand what I told you. Iam telling you again don't go any further. This is not for you. Haven't I told you this is not for you. But you are going on and on. This is the last warning and I am serious. Don't read futther.

You have crossed the limits frm the beginning.I have been continuously warning yu not to read but you have almost come to the end ofthe article.

This is human tendency. A person's inquisitiveness drives himto do what he has been restricted from doing. Theis follows the saying "Apples on the other side of the hill are sweet."

------**M.Rajesh. SSC. (collection)**

## జోక్స్

"ఏమండోయ్ మన చంటోడు వారం రోజుల్నుంచి నడుస్తున్నాడు". "నీకసలు బుద్ధుందా. వారం రోజులంటే అప్పుడే చాలా దూరం వెళ్ళిపోయుంటాడు. వెంటనే పోలీసులకు ఫోన్ చెయ్యి". ---- **జి.రాజేశ్వరి.**

**పరస్పరం శ్రేయస్సు, సమానత్వం ఆధారంగా స్నేహ సంబంధాలను నెలకొల్పుకోవాలి. శ్రీకాంత్ 8 " ఎ "**

## Dear Examination

Oh! My dear examination
I have no preparation
I am afraid of you
Kindly tell me what to do?
You are early, while I am late.
And daily I am loosing weight.
My heart is sinking with tear.
Oh! My dear examination
You demand concentration
You are a botheration.

------**Ch.Chadrasekhar - SSC**

## పొడుపుకథలు

1.నాలుగు అక్షరాల పదం. అందులో ఒకటి తీసేస్తే నెత్తి మీద ఉంటుంది. ఇంకోటి తీసేస్తే ప్రపంచమంతా ఉంటుంది.

2.కాళ్ళున్నాయి కాని పాదాలు లేవు. నేనెవరిని.

--------**కే.ప్రవీణ్ 6 "డి"**

ౠంశ్ఞ‘ౖౖ ఙఽఞఐ

## జోక్స్

1. వంటగదిని శుభ్రంగా ఉంచే మంచి చిట్కా. హోటల్లో తినడం.

2. "మనిషి పశువు మాట్లాడుకోవడం కుదురుతుందా". "ఎందుకు కుదరదు. మనిద్దరం మాట్లాడుకోవడం లేదా". --- **జి.రాజేశ్వరి. - 9 - "ఎ"**

ఆత్మానందమును అనుభవించినవాడు జీవిత కార్యములను విజయవంతముగా నెరవేర్చుతాడు.

**జె.స్వప్న. 9 " బి "**

**గుడిలో దేవుణ్ణి వరాలు కోరితే ఇస్తాడో లేదో కాని మా పాఠశాల ఉపాధ్యాయులు విద్యను ఇస్తారు.**

**బాబు మియా, తొమ్మిదవ తరగతి, సి (గ్రూపు).**

## ఆడపిల్లలం మేమంటా

ఆకాశంలో సగమంటా
అవకాశాలలో శూన్యమంటా
ఆడపిల్లలం మేమంటా
అబలలం మాత్రం కాదంటా
అమ్మాయి పుడితే నిరాశంటా
ఆమె పెరిగితే నిస్పృహంటా
మాలో కిరణ్‌బేడీలు
కరణం మల్లీశ్వరిలు ఉన్నారంటా
అయినా మాకు స్వేచ్ఛగా ఎదిగే
అవకాశం లేదంటా

**సి.హెచ్.ఉషారాణి 9 " సి "**

## LIFE

"Birth" is "start" of life...
"Beauty" is "Art" of life...
"Risk" is "part" of life...
But ur "friendship" is "Gift" of my life...

------**A.Bhargavi - 9 - B**



## లాలన

## గాడిద నీడ

అనగనగా ఒకరోజు ఒకాయన చాలా దూరప్రాంతం వెళ్ళాల్సి వచ్చింది. అందుకని ఓ గాడిదను నడిపే వ్యక్తితో అద్దెకు మాట్లాడుకున్నాడు. వాళ్ళ ప్రయాణం మొదలుపెట్టారు. కొంతదూరం వెళ్ళేసరికి ఎండ బాగా తీవ్రమైంది. ప్రయాణికుడు కాసేపు సేదతీరుదామనుకున్నాడు. గాడిద యజమానితో ఆగమని చెప్పాడు. దగ్గర్లో చెట్లు ఏమీ లేకపోవడంతో గాడిద నీడలో కూర్చుంటానన్నాడు. గాడిదను నడిపే వ్యక్తికి కూడా నీడ కావాలి కదా. అతను "నేను నీకు గాడిదను మాత్రమే అద్దెకిచ్చాను, నీడను కాదు", అన్నాడు. ఇతనేమో "లేదు, లేదు, నేను గాడిదను మాట్లాడుకున్నానంటే దాని నీడ కూడా నాదే" అన్నాడు. ఆ విధంగా ఇద్దరికీ మాటామాటా పెరిగింది. దెబ్బలాటకు దిగారు. ఇంతలో గాడిద పరుగెత్తుకెళ్ళింది.

నీతి "పనికిమాలిన విషయాలకోసం పోట్లాడితే అసలు విషయం గాలికి పోతుంది".

**టి.పద్మ 9 "సి"**

**జ్ఞానం ఉన్న చోట వెలుగు ఉంటుంది. వెలుగు ఉన్న చోట శక్తి ఉంటుంది.** **ఏ.సోని. 9 " డి "**

## పదోతరగతిలో నా అనుభవం

నేను ఎనిమిదోతరగతి వరకు మా ఊరిలో చదువుకున్నాను. అక్కడ అంత బాగా అనిపించలేదు. తొమ్మిదో తరగతిలో ఈ స్కూల్లో చేరాను.మొదట్లో చాలా భయం వేసింది. ఎనిమిదో క్లాసు చదువుకున్నప్పుడు లెక్కల్లో ఒక డౌటు వచ్చి సార్‌ను అడిగితే చెవులు ఎక్కడపెట్టుకున్నావని తిట్టారు. అప్పటి నుండి ఎవర్ని అడగలేదు. తిడతారేమోనని. కాని ఈ స్కూల్లో అలా కాదు. పిల్లల గురించి ఎన్నిసార్లైనా చెపుతారు.

ఈ స్కూలు ద్వారా నాకు చాలా విషయాలు తెలిసాయి. కప్ప తాను ఉన్న బావే తనకు ప్రపంచం అనుకుంటుందట. అలాగే మేము అనేవారు ఫిజిక్సు శర్మ సార్. ఒక స్కూలే కాదు. బయటి విషయాలు కూడా తెలుసుకోవాలని అంటుండేవారు. వారి వల్ల మేము ఎన్నో విషయాలు తెలుసుకున్నాం. సార్ కోపంగా ఉన్నారంటే చూడాలంటేనే భయం వేసేది.

తెలుగుశర్మసార్ ఎంత జోక్స్ చెప్పేవారో అంత సీరియస్ కూడా. ఎక్కడెక్కడి నుంచో ప్రశ్నలు తయారుచేసి వాటిని గ్రూపులు చేసి ఒక్కొక్కరికి ఇచ్చి రాయించేవారు.

మా మాథ్స్ టీచర్ విజయలక్ష్మి టీచర్ అయితే ఎప్పుడూ సీరియస్‌గానే ఉండేవారు. క్లాసులో మాథ్స్ బాగా చెప్పేవారు.

మా సైన్స్ టీచర్ మంజులటీచర్ కొన్ని ప్రశ్నలు ఇచ్చి అవి చదవండి అనేవారు. టెన్త్ క్లాసులో మాత్రం చాలా సీరియస్ గా ఉండేవారు. తొమ్మిదో క్లాసులో చాలా సరదాగా ఉండేవారు.

ఇంగ్లీషు టీచర్ పద్మశ్రీగారిని అస్సలు మరచిపోలేం. మమ్మల్ని తిట్టిన తిట్లు, మానాన్న తిట్టిన తిట్లలాగా మా జీవితంలో మరచిపోలేం. ఫ్రెండ్లీ గా ఉంటుంది. బాగా మాట్లాడుతుంది.

హిందీసార్ బ్రహ్మప్రసాద్ గారు భలే పాటలు పాడుతారు. క్లాసులో అల్లరి చేసినా పట్టించుకోరు. నిశ్శబ్దంగా ఉన్న వారిని మాత్రం బెదిరిస్తారు. ఆయన వస్తే అల్లరి చేసేవారం. స్కూలుకు వచ్చినపుడు భయం వేసింది. కాని ఇంతమంచి టీచర్లని వదిలి వెళుతుంటే బాధగా ఉంది. కాని తప్పదు కదా. మంచి స్కూల్ వాతావరణం, టీచర్లతో మా అనుభవం మరిచిపోలేం. నైన్త్ క్లాస్‌లో ఎవరితో తిట్లు తినలేదు. టెన్త్‌లో ప్రతివారితో తిట్లు తిన్నందుకు చాలా బాధ అనిపించింది. స్కూల్ లైఫ్ నుండి బయటికి వెళ్ళాక ఎలా ఉండాలి, ఎలా ఉండొద్దు అని ఒక అమ్మలాగా పిల్లలకు చెప్పిన మాబడిని ఎప్పటికి మరచిపోలేను.

**సి.హెచ్.లక్ష్మి నాగసాయి లలిత. ఎస్.ఎస్.సి.**

## స్నేహితుల గొప్పదనం

ఒక ఊరిలో రవి, వీరయ్య అనే ఇద్దరు స్నేహితులు ఉండేవారు. వారి స్నేహం చూసి అందరు ఆశ్చర్యపోయేవారు. వాళ్ళ స్నేహం చూసిన ఒకతను అనుకొన్నాడు కదా వీళ్ళు ఇంత స్నేహంతో ఉన్నారు. అయితే డబ్బు వీరిని మార్చగలదు అని.

రవికి రెండెకరాల పొలం ఉంది. అతని తండ్రి చనిపోయాడు. తల్లి పేరు వసంత. ఒకరోజు ఒక వ్యక్తి వచ్చి, "నేను మీ పొలం కొనాలనుకుంటున్నాను" అన్నాడు. అందుకు రవి సరేననుకుని అమ్మాడు. అతనికి డబ్బులు చాలానే వచ్చాయి. అప్పటి నుండి అతను వీరయ్యతో మాటలు తగ్గించేశాడు. క్రమంగా స్నేహం కూడా తగ్గిపోయింది.

ఓ రోజు వీరయ్య రవి ఇంటికి ఏదో పని ఉండి వెళ్ళాడు. అప్పుడు రవి వీరయ్యతో అహంకారంగా మాట్లాడాడు. ఇది గమనించిన వీరయ్యకు చాలా బాధ కలిగింది.

కొన్ని రోజులకు రవి పొలం గట్టు మీదినుంచి పోతూంటే పాము కరిచింది. అప్పుడే అటుగా వెళ్తున్న వీరయ్య ఎలాంటి కోపాన్ని మనసులో పెట్టుకోకుండా, స్నేహితుడు అన్న మమకారంతో రవిని కాపాడాడు.

"నీతి" అసలైన స్నేహం అహంకారం చూపదు. మమకారాన్నే కలిగి ఉంటుంది. కదా.

**టి.రోహిణి 9 "ఎ"**

## జోక్స్

టీచర్ - మీ నాన్నగారి జేబులోంచి పది రూపాయలు కింద పడిపోయాయనుకో. ఏం చేస్తావు. రాజు - పదితో ఏం చేస్తాం. మరో పది అమ్మ ఎక్కడ దాచిందో వెతుకుతా టీచర్. **---- ఏ.శ్యామల, 8 - "డి"**

**ఇతరులను అసహ్యంగా చూడకూడదు. వాళ్ళందరూ కూడా మనలాంటివారే. శ్రీకాంత్ 8 " ఎ "**

## చేసుకున్నవారికి చేసుకున్నంత

ఒక ఊళ్లో ఒక రాజుండేవాడు. ఆ రాజు భార్యకు ఒకే వెంట్రుక ఉండేది. అయితే ఓ రోజు ఆ రాజు ఎక్కడికో వెళ్తుంటే రెండు వెంట్రుకలున్న స్త్రీ కనిపించింది. దానితో భార్యను పంపివేసాడు. ఆమె ఏడుస్తూ ఏడుస్తూ వెళ్తుంటే ఒకామె "పేదరాశి పెద్దమ్మ దగ్గరికి వెళ్ళు నీకు బాగవుతుంది" అని చెప్పింది.

ఆమె అక్కడికి వెళ్తుండగా ఆవు అడ్డం వచ్చింది. ఆ ఆవు "కొంచెం గడ్డి వేయమ్మా నీకు పాలిస్తాను." అన్నది. అలాగే దానికి గడ్డి పెట్టి ముందుకు పోయింది. కొంచెం దూరం పోగానే గులాబీ చెట్టు అడ్డం వచ్చి, "అమ్మా నాకు నీళ్ళుపోయమ్మా, నీకు గులాబీపువ్విస్తాను." అన్నది. దానికి నీళ్ళు పోసి ఇంకా ముందుకు సాగింది. అలాగే దారిలో కనపడిన మల్లె చెట్టుకు, కనకాంబరం చెట్టుకు కూడా నీళ్ళు పోసింది. ఇంతలో ఒక చీమలపుట్ట కనిపించింది. చీమలు "మాకు చక్కెర పోస్తే నీకు పుట్టెడు బంగారం ఇస్తాము" అన్నాయి. అదీ చేసింది. ఆఖర్న పేదరాశి పెద్దమ్మ దగ్గరకు చేరుకుని తనకు జుట్టు పెరగేలా చేయమని ప్రాధేయపడింది.

పేదరాశి పెద్దమ్మ "మూడు కుంకుడు కాయలు కొట్టు, మూడు మునుగులు మునుగు, మూడు లడ్డూలు తిను" అని చెప్పింది. అవన్ని చేసింది. ఆమెకు పెద్దజుట్టు వచ్చేసింది. తరువాత పేదరాశిపెద్దమ్మ "నీకు కొత్తచీర కావాలా, పాత చీర కావాలా" అని అడిగింది. ఈమేమో "నాకు పాతచీర చాలు" అన్నది. పేదరాశి పెద్దమ్మ కొత్తచీర ఇచ్చింది. అలాగే దువ్వెన, పౌడర్ డబ్బా, రథం అన్నీ కొత్తవే ఇచ్చి పంపింది. దారిలో చీమలు బంగారాన్ని, పూల చెట్లు పూలని ఇచ్చాయి. వాటితో రథంపై వెళ్తుంటే రాజు చూసి రెండు వెంట్రుకలున్న భార్యను పంపివేసాడు.

ఆమె ఏడుస్తూ వెళ్తుంటే ఒకామె పేదరాశి పెద్దమ్మ దగ్గరికి వెళ్ళమంటే వెళ్ళింది. దారిలో ఆవు గడ్డి వేయమంటే విసుక్కుంది. అలాగే దారిలో పూలచెట్లకు నీళ్ళుపోయలేదు. చీమలకు చక్కెర కూడా వేయలేదు. పేదరాశిపెద్దమ్మను కలిస్తే ఆమె "పది కుంకుడు కాయలు కొట్టు, పది మునుగులు మునుగు, పది లడ్డూలు తిను" అంది. అవన్నీ చేసింది. అయితే ఆ ఉన్న రెండు వెంట్రుకలూ ఊడిపోయాయి. తరువాత పేదరాశి పెద్దమ్మ "కొత్తచీర కావాలా పాతచీరా" అంటే "కొత్తచీర" అంది. అలాగే అన్నీ కొత్తవే అడిగింది. అయితే అన్నీ పాతవే దొరికాయి. పాతరథంలో పోతుంటే చీమలు కుట్టాయి. చెట్లు తమ కొమ్మలతో కొట్టాయి. ఆవు పొడిచింది. ఆమె ఏడుస్తూ "వీటికి సహాయం చేస్తే అవి కూడా చేసేవి కదా. నా రెండు వెంట్రుకలన్నా మిగిలేవి కదా." అనుకుంది.

**ఏ.శ్యామల 8 "డి"**

## 2007 - 2008 విద్యాసంవత్సరంలో అందజేయబడిన వివిధ పురస్కారాలు

**కీ.శే.శ్రీమాన్ కే.వి.అప్పలాచార్యుల జ్ఞాపకార్థం వారి కుమార్తె శ్రీమతి సి.హెచ్. గోదాదేవి ప్రకటించిన పురస్కారాలు** 2007-08 విద్యాసంవత్సరం మొత్తంలో పొందిన పాయింట్ల మొత్తానికి ప్రతి తరగతికి

ఆరవ తరగతి - ఎం. మునిరాం (124)
ఏడవ తరగతి - పి.గణేశ్ (91) - (29)
ఎనిమిదవ తరగతి - బి.అర్జున్ (81)
తొమ్మిదవ తరగతి - కే.స్వాతి (110)
పదవ తరగతి - సి.హెచ్.లక్ష్మీనాగసాయి లలిత (459 మార్కులు - రెండవ స్థానం)

**కీ.శే. శ్రీమతి రంగమ్మ బంగారు పతక బహుమతి**

ఈ సంవత్సరం మన పాఠశాల నుండి పదవ తరగతి మార్చి 2008 పబ్లిక్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి కుమారి రజితాదేవికి శ్రీమతి పద్మశ్రీ గారి తరపున అందజేయబడుతుంది.

**విశ్రాంతితో దొరికే ఆనందం కష్టపడి పని చేసే వాడు మాత్రమే పొందగలుగుతాడు. ఏ.సోని. 9 " డి "**

## అమ్మ చెప్పిన మాట

సూర్యోదయంతో పాటే ఆ అడవి కూడా మేల్కొంది. అడవిలోని అన్ని ప్రాణులూ మేతకు బయల్దేరి వెళ్ళాయి. జిరాఫీ కూడా ఆకులు, అలములు తింటూ తిరగసాగింది.

"హే జిరాఫీ నిన్నే ఇటురా" అనే మధురమైన పిలుపు వినిపించి వెనక్కి తిరిగి చూసింది. ఒక చెట్టుపైన గూడులోంచి చిన్న పిచుక తనని పిలుస్తోంది. దాన్ని చూస్తే జిరాఫీకి చాలా ముద్దొచ్చింది.

వెనక్కి వచ్చి "ఎందుకు పిలిచావు" అని అడిగింది జిరాఫీ. "మా అమ్మ మేతకు వెళ్ళింది, నాకేమో చాలా బోర్‌గా ఉంది. నాకు ఇంకా పూర్తిగా రెక్కలు రాలేదు కదా. అందుకని నన్ను అమ్మ ఎక్కడికి వెళ్ళనివ్వదు. మా ఫ్రెండ్ చింటూ ఈ చెట్టు కిందున్న తొర్రలో ఉంటాడు. వాడితో కాసేపు ఆడుకుంటాను. నన్ను అక్కడికి చేర్చవా" అంటూ వేడుకుంది.

"మీ అమ్మ పర్మిషన్ తీసుకోకుండా ఎట్లా" అంది జిరాఫీ. "అమ్మో మా అమ్మకు తెలిస్తే అస్సలు వెళ్ళనివ్వదు. ప్లీజ్ జిరాఫీ అంకుల్" అంటూ పిచ్చుకపిల్ల ఏడ్చింది. పాపం పిచ్చుకను చూస్తే జాలేసింది జిరాఫీకి. పిచ్చుకపిల్లని దాని స్నేహితుని దగ్గరికి చేర్చి, మళ్ళీ ఆకులు అలములు తినడంలో మునిగిపోయింది జిరాఫీ.

కాసేపయ్యాక.

"రక్షించండి రక్షించండి" అంటూ అరుపులు వినిపించాయి జిరాఫీకి. చెట్టు మొదట్లో నక్క కనిపించింది. గబగబా చెట్టు దగ్గరికి చేరుకునే లోపే నక్క నోటితో పిచ్చుకపిల్లను కరచుకుంది. జిరాఫీ వేగంగా కదిలి దాని పొడవాటి కాలుతో నక్కని ఒక్క తన్ను తన్నింది. ఆ దెబ్బకు నక్క నోటి నుండి పిచ్చుకపిల్ల జారిపడింది. నక్క పారిపోయింది.

పిచ్చుకపిల్లను తిరిగి జాగ్రత్తగా దాని గూట్లోకి చేరుస్తుండగా తల్లిపిచ్చుక వచ్చింది. వస్తూనే, "ఏం జరిగింది." అంటూ కంగారుగా అడిగింది. జిరాఫీ జరిగిన సంగతంతా చెప్పింది. తల్లి మాట వినకుండా తను జిరాఫీ సహాయంతో కిందకు వెళ్ళినందుకు పిచ్చుకపిల్ల చాలా సిగ్గుతో తల్లిని క్షమించమని కోరింది. "నీవు చేసిన మేలు మరచిపోలేను." అంటూ జిరాఫీకి కృతజ్ఞత తెలిపింది, తల్లిపిచ్చుక తన పిల్లను ప్రేమగా అదుముకుంటూ.

**పి.భావన 8 "సి"**

## గనగనగనగా

అనగనగా ఒక చెవిటి వాడు ఒక గుడ్డి వాడు ఉండేవారు. ఇద్దరు కలిసి అడవి గుండా ఆ పక్క ఊరికి వెళ్దామనుకున్నారు. దారిలో ఒకపెద్ద నల్లతాడు ఒకఅగ్గిపెట్టె దొరికింది. ఇంకొంచం దూరం పోగానే గాడిద దొరికింది. దానిపైన పోతుంటే ఒక సున్నం డబ్బా, గడ్డపార కూడ దొరికాయి. ఇంతలో చీకటి పడింది. ఎట్లా అనుకుంటుండగానే ఒక గుహ కనిపించింది. దానిలో నిద్ర పోదామనుకున్నారు. కాని దానిలో దయ్యాలున్నాయి. వారికేమో తెలియదు. ఒక తలుపు ఉంటే లోపలికి వెళ్ళి గొళ్ళెం పెట్టుకున్నారు. బయటినుండి రెండు దయ్యాలు వచ్చి, తలుపుతీయమని అరవడం మొదలుపెట్టాయి. అవి ఎంత అరచినా వీళ్ళు తలుపుతీయలేదు. లోపల ఇద్దరు కలిసి మాట్లాడుకున్నారు. అప్పుడు దయ్యాలు "మీరు ఎవరు" అని అడిగాయి. వారు "మేము దయ్యాలము" అన్నారు. "మిమ్మల్ని ఎలా నమ్మాలి" అనడిగాయి ఇవి. "మమ్మల్ని నమ్మాలంటే మా జుట్టు చూడు" అని నల్లతాడును చూపారు. "ఇంకా కావాలంటే మా ఉమ్మి చూడండి" అంటూ సున్నం డబ్బా కిటికీ లోనుండి వంచారు. దానితో బయటి దయ్యాలు భయపడ్డాయి. "మీ అరుపును వినిపించండి" అన్నాయి మళ్ళీ. వాళ్ళు అగ్గిపెట్టెతో నిప్పు రాజేసి, గడ్డపార ఎర్రగా కాల్చారు. దానితో దయ్యాల మూతులు కాల్చారు. అవి తోక ముడిచి పారిపోయాయి.

**టి.వంశీ 8 "సి"**

## Hyderabad

City of knowledge - vidyanagar
Colony of peace - shantinagar
Nizam's wife colony - Begumpet
Rich man's stomach - Ameerpet
Breeding place of masquitoes - Domalguda
Lord Vishnu's residence - Narayanguda
Land of army - Sainikpuri
Hands of Henna - Mehdipatnam
Innocent man - Bolaram
Old fort - Puranakhila
Wooden bridge - Lakdikapul
Doctor's stomach - Hakimpet
Heir's colony - Warisguda
Colony of slaves - Habsiguda
Happy heart's colony - Dilsukhnagar

------**Ch. Usha Rani** - 9 - C

**మంచిపని చేసి ఊరుకో. దాని బాగోగులు చర్చించుకునేవారు ఇతరులు.** **జె.స్వప్న. 9 "బి"**

## పెద్దలమాట

ఒక ఊళ్లో కుందేలుండేది. దానికి నాలుగు పిల్లలు. అవంటే దానికి ప్రాణం. ఒకరోజు పిల్లలడిగాయి. తమ తల్లిని. షికారుకు పోతామని. "సరే వెళ్ళండి." అంటూనే, "జాగ్రత్తగా ఉండండి. వెళ్ళే దారిలో చక్కని తోట, అందులో ఇంకా చక్కని ఇల్లు ఉంది. అక్కడికి మాత్రం వెళ్ళవద్ద"ంది. "ఎందుకంటే దానిలోనే మరి మీ నాన్నను బంధించిందాయె" అంది. అంటుండగానే పాపం దాని కళ్ళు తడిగా మారాయి. పిల్లలు "సరే దానిలోకి అడుగుపెట్టం" అని బయలుదేరాయి.

హుషారుగా కబుర్లు చెప్పుకుంటూ చాలా చోట్లకే వెళ్ళాయి. తిరుగుముఖంలో పిల్ల కుందేలు మనసు ఆ తోటవైపు లాగింది. తల్లి చెప్పిన మాటలు గుర్తుకు వచ్చినా, ఆ అందమైన తోట ఎంతో ఆకర్షించిందాయె. గబుక్కున తోటలోకి దూరింది. కాపలా వాడు దీన్ని గమనించనే గమనించాడు. దాన్ని పట్టుకోవాలని వెంట పడ్డాడు. అది పరుగు తీస్తున్నా భయం అడుగు పడనీయడం లేదు. అతి కష్టం మీద బయట పడింది. ఇంటివైపు పరుగుతీసింది. పెద్దల మాట వినకపోవడం వల్ల ఎంతటి ప్రమాదంలో చిక్కుకుందో పిల్లకుందేలుకు తెలిసివచ్చింది.

**పి.జ్యోతి 8 "ఎ"**

## *Padella Taruvati Telugu* ------

**A.Bhargavi - 9 - B**

Friend leni jeevitam waste
salt leni food waste
story leni cinema waste
nee sms leni nee dabba cell waste
so na sms teesko pandage chesuko.

## భార్యంటే భయపడను

అనగా అనగా ఒక రాజు. ఆ రాజుగారి రాజ్యంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండేవారట. స్త్రీలకు పూర్తి స్వేచ్ఛ ఉండేదట. ఒకరోజు రాజుగారికి విచిత్రమైన ఆలోచన వచ్చింది. తన రాజ్యంలో భార్యకు భయపడని వారు ఎవరో తెలుసుకోదలచాడు.

చాటింపు వేయించాడు. అందరూ వచ్చారు. భార్యకు భయపడే వారందరూ ఒక వరుసలో కూర్చున్నారు. భయపడని వారి వరుసలో ఒక్కడే కూర్చున్నాడు.

రాజుగారు అందరినీ పరిశీలనగా చూస్తూ వచ్చాడు. భార్యకు భయపడని వారి వరుసలో కూర్చొన్న వాడిని చూసి "నీవు భలే ధైర్యవంతుడిలాగున్నావు. ఎప్పుడూ భయపడవా, అందుకే ఈ వరసలో కూర్చున్నావా" అని అడిగాడు. అప్పుడు అతను "నా భార్య నన్ను ఈ వరుసలోనే కూర్చోమని చెప్పింది. అందుకే అలా కూర్చున్నాను" అని చెప్పాడు.

రాజుగారు అది విని నివ్వెరపోయారు.

**ఆర్.గిరి. 9 " ఎ "**

## స్నేహం

ఆనందానికి ఆధారం అందమైన స్నేహం
ఆత్మీయతకు ఆలంబనైనది స్నేహం
అనురాగానికి అనువైనది స్నేహం
అభిమానాన్ని అందరికీ పంచేది స్నేహం.

**ఎ.సోని. 9 " డి "**

## స్నేహం-ప్రవాహం

స్నేహం తీయని దాహం
మధుర మకరంద ప్రవాహం

**పి.భావన 8 " సి "**

## జోక్స్

జాగ్రత్తకీ పిరికితనానికి తేడా ఏమిటి. మీరు భయపడినప్పుడు తీసుకునే చర్య జాగ్రత్త. అదే సందర్భంలో ఇతరులు తీసుకునే చర్య పిరికితనం.

**--- జి.రాజేశ్వరి. - 9 - "ఎ"**

## *Proverbs*

- √ An empty mind is devils workshop.
- √ Failure is the stepping stone for success.
- √ Never trouble trouble, till trouble troubles you.
- √ All men make mistakes. Only fools repeat them.
- √ He who knows,never boasts his knowledge.
- √ A good listener is more popular than a good speaker.

------**Balakrishna (collection)**

**మనిషికి విజ్ఞానత కన్నా మంచి మిత్రుడు లేడు. అజ్ఞానత కన్నా పరమ శత్రువు లేడు. ఏ.సోని. 9 " డి "**

## ఆధునిక ధ్రువుడు

**పాత్రలు** 1.విద్యార్థి, 2.లక్ష్మీదేవి, 3.మహావిష్ణువు, 4.రంభ, 5.నారదుడు, 6.నలుగురు భక్తులు, 7.సింహం

**(ఒక అరణ్యప్రాంతంలో విద్యార్థి కూర్చుని ఏడుస్తూ ఉంటాడు.)**

**నారదుడు** నారాయణ... నారాయణ.. **(విద్యార్థిని చూచి)** ఎందుకు నాయనా ఏడుస్తున్నావు.

**విద్యార్థి** మహర్షులకు ప్రణామములు. నేను దిక్కు తోచని పరిస్థితిలో పడినాను. నాకు చదువంటే ఎంతో మక్కువ. బాగా చదివి గొప్పవాడిని కావాలని ఉంది. కాని మా నాన్నల పేదరికం కారణంగా మాకు చదివే యోగం లేకుండా పోయింది. ఈ పరిస్థితులలో నన్ను ఆదుకునేవారెవరు.

**నారదుడు** చింతించకు బాలకా. అన్ని చింతలను దూరం చేసేవాడు ఆ శ్రీమన్నారాయణుడే. అతనినే ప్రార్థించు. నారాయణ... నారాయణ... **(అంటూ అదృశ్యమవుతాడు.)**

**విద్యార్థి** అవును. అన్ని చింతలను రూపుమాపేటి ఆ పరమాత్ముడే అతడినే వేడుకుంటాను. కఠోర తపస్సు చేస్తాను. ఈ క్షణం నుండే మొదలుపెడతాను. ఓం... ఓం... ఓం... **(ధ్యానిస్తు ఉంటాడు.)**

**(కొంత మంది భక్తులు అటుగా**

**ఓం ఓం ఓం అనుడి**

**ఉల్లములొలరగ అందరు నొకపరి ఓం**

**సర్వశాస్త్రముల సామరస్యమది**

**సర్వ వేదముల సారసూచి అది ఓం**

**అని భజన చేసుకుంటూ వచ్చి వెళుతుంటారు.)**

**లక్ష్మీదేవి** స్వామి భూలోకంలో ఎవరో భక్తుడు మీ శరణం కోరుతూ తపస్సు చేస్తున్నట్టున్నాడు.

**విష్ణువు** దేవీ ఇదంతా మనకు మామూలే కదా. భక్తులు తపస్సు చేయడం. వారు స్తోమతకు మించి కోరికలు కోరడం... చూద్దాం అతను ఎంత కఠోర తపస్సు చెయ్యగలుగుతాడో. దానికి మన ప్రయత్నాలు మనం చేద్దాం.

**లక్ష్మీదేవి** ఏం చేస్తారు స్వామి. Do you test him seriously అతడిని కఠిన పరీక్షలకు గురిచేస్తారు కదా.

**(ఇంతలో ఆ పరిసర ప్రాంతాలకు సింహం వస్తుంది.)**

**సింహం** ఆకలి... ఆకలి...**(అంటూ)** అమ్మయ్య అక్కడ ఎవరో మానవుడు కూర్చుని ఉన్నాడు. వాణ్ణి తినేస్తాను. నా ఆకలి తీరుతుంది. **(అని గర్జిస్తూ అక్కడికి వెళ్తుంది.)**

**(విద్యార్థి ఏ మాత్రం పట్టించుకోడు. తన తపస్సు తను చేస్తూనే ఉంటాడు.)**

**సింహం** ఏంటీ వీడు. అడవికే రాజును. నేను వచ్చినా కదలడు మెదలడు. ఇలాంటి భక్తుడిని చంపి తినడం మహాపాపం. I cant eat this babu. It is sin... మహాపాపం. **(అంటూ వెళ్ళిపోతుంది.)**

**(ఇంకొంత కాలం తరువాత అక్కడికి రంభ వస్తుంది.)**

**రంభ** అ అంటే అమలాపురం... **(అనే పాటను పాడుతుంది.)**

**(అయినా భక్తుడు కదలడు, మెదలడు.)**

**రంభ** ముస్తఫా... ముస్తఫా... **(అనే పాటను అభినయిస్తుంది.)**

**(అయినా భక్తుడు పట్టించుకోడు. తన పనిలో నిమగ్నమౌతాడు.)**

**రంభ** This fellow is very strong. రంభను నా అందానికి చలించని వాడు ఈ మూడు లోకాలలోనూ లేడు. ఇక waste. **(అంటూ నిష్క్రమిస్తుంది.)**

**లక్ష్మీదేవి** స్వామీ మీరు పెట్టిన పరీక్షలన్నింటినీ అతడు అధిగమించాడు. ఇప్పుడేం చేస్తారు.

**విష్ణువు** దేవీ అప్పుడేనా. చూద్దాం.

(అక్కడ)

**విద్యార్థి** **(ఒంటి కాలిపై నిల్చొని)** ఓం... ఓం... ఓం... **(తపస్సు చేస్తుంటాడు.)**

**(లక్ష్మీదేవి, మహావిష్ణువు ఉన్న శేషతల్పం కంపిస్తుంది. వారిద్దరు కదులుతుంటారు.)**

**లక్ష్మీదేవి** ఏమిటి స్వామీ ఈ విపరీత పరిణామం.

**విష్ణువు** భూలోకం వెళ్ళే సమయం ఆసన్నమయింది. బయలుదేరు దేవీ.

**(ఇద్దరూ భక్తుని ముందు ప్రత్యక్షం అవుతారు.)**

**విష్ణువు** భక్తా ఏమిటీ నీ కోరిక. ఎందుకు ఈ కఠోర తపస్సు.

**విద్యార్థి** స్వామీ. నేను ఒక ప్రైవేటు బడిలో చదువుతున్నాను. My parents are very poor. They can't pay the fee. అందుకని వాళ్ళు

**పచ్చని చెట్లను పెంచాలి. ప్రాణవాయువుని పంచాలి. కే.ప్రవీణ్ 6 " డి "**

నన్ను చదువు ఆపేయమన్నారు. Now what I have to do? మీరే శరణు. నేనేం చెయ్యాలి. నాకేమో చదువుకుని గొప్పవ్యక్తుని కావాలని ఉంది.

**(శ్రీమహావిష్ణువు ఆలోచనలో పడతాడు.)**

**లక్ష్మీదేవి** దేవా. ఈ సమస్యకు పరిష్కారం ఉంది. ఈ మానవుల భారతదేశ ప్రభుత్వం అందరూ చదవాలి, అందరూ ఎదగాలి. అనే లక్ష్యంతో Goverment schools పైన చాలా శ్రద్ధ చూపుతున్నది. అందులో జాయిన్ అవుతే సరి.

**విష్ణువు** మరి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో వీళ్ళుండే ప్రాంతంలో ఏది బాగుందో ఎలా తెలుసుకోవడం.

**(ఇంతలో నారాయణ... నారాయణ... అంటూ నారదుడు వస్తాడు.)**

**లక్ష్మీదేవి** అదిగో నారదుడు వచ్చాడు. అతనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తాడు.

**విష్ణువు** నారదా నువ్వెప్పుడూ భూలోక సంచారం అధికంగా చేస్తావు కదా. వీళ్ళ బహదూర్ పురా మండలంలో మంచి రిజల్ట్ వచ్చే ప్రభుత్వ పాఠశాల ఏదో చెప్పుము.

**నారదుడు** అయ్యో స్వామీ. ఇంకా మీకు తెలియలేదా. ముల్లోకాలు ముక్తకంఠంతో ఒకే ఒక పాఠశాల పేరు చెపుతున్నారు. అదే ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, శాలిబండ. లాల్ దర్వాజాలో పంచముఖిహనుమాన్ దేవాలయం ఎదురుగా ఉంది.

**విష్ణువు** ఆహా అలాగా. మంచిది. **(భక్తునివైపు చూచి)** చూడు భక్తా నారదుడు చెప్పినట్టుగా ఆ స్కూలుకి వెళ్ళు. అడ్మిషన్ తీసుకో. నీ విద్య కొనసాగించు. తెలుగు మీడియం అని వెనుకాడకు. బాగా చదివితే ఏ మీడియం అయినా ఒకటే లోకానికి పని చేసే వాళ్ళు కావాలి. అంతేకాని ఒకటి రెండు ఇంగ్లీషు ముక్కలు ముక్కున పెట్టుకుని మాట్లాడే వాళ్లు కాదు. పని చెయ్యడం వస్తుందా రాదా అనేదే ముఖ్యం. తగిన వివేకం ఉందా లేదా అనేదే అవసరం.

మంచి భావి భారత పౌరునిగా ఎదిగి ఉన్నత శిఖరాలను అధిగమించు. దీర్ఘాయుష్మాన్ భవ.

**(అందరూ అదృశ్యమవుతారు. భక్తుడు నారాయణ స్మరణ చేస్తూ వెళతాడు.)**

ぁぁぁ

**రచన** శ్రీమతి ఎస్. పరమేశ్వరి.
ఎస్. జి. టి. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల.

## కీ.శే.శ్రీమాన్ కే.వి. అప్పలా చార్యులు

శ్రీమాన్ కే.వి.అప్పలా చార్యులుగారు సంస్కృతాంధ్రాల్లో గొప్ప విద్వాంసులు. ఎంతటి విషయాన్నైనా సులభంగా పరాపేక్షలేక గ్రహించగల సూక్ష్మగ్రాహి. సీతారాంబాగ్ లో సంస్కృతం ఎంట్రెన్స్ చదివి, తిరుపతి ప్రాచ్యకళాశాల నుండి సాహిత్యశిరోమణి పట్టాన్ని పొందారు. అక్కడనే ఉభయవేదాంతాలు అభ్యసించారు. 1954లో ప్రభుత్వపాఠశాలలో ఆంధ్రభాషా పండితులుగా చేరి ప్రైవేటుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎం.ఏ. (తెలుగు) లో ప్రథములుగా ఉత్తీర్ణులై జూనియర్ లెక్చరరుగా పదోన్నతి పొందినారు.హైదరాబాదులోని సిటీ కాలేజిలో చాలాకాలం పాటు విద్య బోధించారు. 1989లో పదవి నుండి విశ్రాంతి పొందారు. 1991లో కీర్తిశేషులైనారు.

## *Joke*

A son returned home happily from school and told his father that he came second in running race. Father replied, "Very good, Tell me howmany students participated in the race?" The son replied, " two students."

------**U.padmasree**

## జోక్స్

ఏరా చంటి మాథ్స్ పేపర్ ఎలా ఉంది. పేపర్ దీర్ఘచతురస్రాకారంలో ఉంది. మార్కులు మాత్రం వృత్తాకారంలో వస్తాయి నాన్నా.

**-----జి.రాజేశ్వరి. - 9 - "ఎ"**

## పొడుపుకథలు

1.ఎర్రచెట్టు నీళ్ళుపోస్తే చనిపోతుంది.

2.గాజుల ఇల్లు, దానికి ముగ్గురు పోలీసులు, పన్నెండు మంది దొంగలు

3.అన్నిటి కంటే చిన్నది, అన్నిటి కంటే పెద్దది, నీటిలో పుట్టేది, నీటిలో పెరిగేది. **--కే.స్వాతి 9 - బి**

జవాబులు

చేప

గడియారం

మంట

**క్రమశిక్షణ పాటించగలిగేవారే చక్కగా పాలించగలుగుతారు.**

## ఆకాశమంత అవకాశం

అందనిదానిపేరు ఆకాశమైతే,
అది అందుకోరమ్మంటున్నది.
కాదు అందుబాటులోకొచ్చింది.

ఆకాశమంటో శూన్యమేనని
పిడికిటి బిగువు విడువకు.
అందులో ఉన్నది శూన్యంలాగే
కనిపించని ప్రాణవాయువు.
అది అణుమాత్రమే
అయినా ప్రాణాన్ని నిలువుతుంది.
దానికా శక్తి ఉంది.
నీకూ స్పూర్తినిస్తుంది.
కొడిగట్టే దీపానికి కాస్త నూనె బొట్టులా
మనలాంటి బడిపిల్లలకు
ఈ....అవకాశమూ అంతే
కల్పించుకుని పోలేనప్పుడు
అందినదే ప్రాణవాయువు.
అందివచ్చిన అవకాశాన్ని
బిగిసడలకుండా అంది పుచ్చుకో.
అడ్డంకులను అధిగమించు
ఆకాశాన్ని ఆక్రమించు
ఆ ఆకాశపుటంచు తాకేయ్
విజయబావుటానెగురవేయ్.
అక్కడ....
విజయగీతికనాలాపించినపుడే
అపుడే....
జీవితపు ప్రతి మలుపులోనూ
ఆకాశమంత అవకాశాన్ని
గమనించగలుగుతావు.
కాదు.. కాదు...
ప్రతి అడ్డంకినీ
జీవితపు మలుపుకు
పునాదిలా మార్చుకోగలుగుతావు.

(రిపబ్లిక్ డే పరేడ్ లో పాల్గొనడానికి వెళ్తున్న పిల్లలకు వీడ్కోలు సమావేశంలో పిల్లల కోసం చదివిన కవిత.)

**--------కే.కే.వేంకట శర్మ.(తెలుగు భాషోపాధ్యాయుడు.)**

## కీ.శే.శ్రీమతి రంగమ్మగారు

శ్రీమతి రంగమ్మగారు భారత, భాగవత, రామాయణాలను నిత్యం పఠనం చేస్తూ ప్రశాంత జీవనం గడిపారు. తన కుటుంబ బాధ్యతలతోను, భక్తిపూర్వక జీవనంతోను అందరికీ ఆదర్శంగా నిలిచారు.మంచి కలుగోపుతనం కలిగి ఉండిన సాధ్వీమణి. ఒకసారి మాట్లాడితే మరచిపోలేనంత ఆప్యాయత తన మాటలలో కనిపించేది. వైకుంఠ ఏకాదశిన పరమపదం చేరిన పుణ్యాత్మురాలు. శ్రీమతి పద్మశ్రీగారికి అత్తగారు.

## పొడుపుకథలు

1.మనలో పుట్టింది, మనకూడా ఉంటుంది, పట్టుకుంటే దొరకదు.
2.చూస్తే దగ్గరగా కనిపిస్తుంది, దగ్గరకు వెళ్ళే కొద్దీ దూరంగా పోతుంది.
3.ఎంతమంది ఎక్కినా లొంగని గుర్రం.
4.కలవారి కడుపున పుట్టి కానివారి కంచాన తిని కమ్మని పలుకు పలికే చిన్నదాన నీ పేరేమిటి

**-------- పి.రాజు 6 - "ఎ"**

జవాబు

నీడ,చందమామ,అరుగు,కోకిల

మనం ఎలా ఉండాలో ఏకాంతం నేర్పుతుంది. మనం ఎలా ఉన్నామో సమాజం నేర్పుతుంది. **జి.స్వప్న.9 బి**

## *FULL*

Divali is light full
Holi is colour full
Studying is life full

------**P.Bhavana - 8 - C**

## జోక్స్

భార్య భర్తను అడిగిందిలా- మీ ముఖంలో ఎక్కడేముందో మీకు తెలిసిపోతుందా అని. అందుకు భర్త ఎందుకలా అడుగుతున్నావు. భార్యన్నదికదా మరేం లేదు, మీరు షేవింగు చేసుకునేటపుడు అద్దం పగిలిపోతేను అని.

**--- ఏ.శ్యామల, 8 - "డి"**

**ఆకారాన్నేమంటారో మీకు తెలుసా** ✦

## పొడుపుకథలు

1.అంగుళం దగ్గరలో పుట్టి పెరిగి ఎప్పటికీ కలుసుకోరు.
2.మొదట నల్లన మధ్యలో ఎర్రన చివరకు తెల్లన
3.ఏరాయిని వద్దన్నా ఈ రాయి కావాలి.
4.ఈగ ముసరని పండు, ఇంటిలో ఉండు.

**-------- పి.రాధిక 6 "డి"**

జవాబు

కళ్ళు,(బొగ్గులు, నిప్పు, బూడిద),ఉప్పురాయి.,నిప్పు

✦దీర్ఘవృత్తం

## *Joke*

Teacher: Raju! Why are the trees planted besides the roads?
Raju: If the trees are planted on the toads the traffic will be jam.

------**U.padmasree**

**నిందకు గురైనపుడు ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ఆ తరువాతే సమాధానమివ్వాలి.**


ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల - శాలిబండ
పంచముఖి హనుమాన్ దేవాలయం ఎదురుగా - లాల్ దర్వాజ - హైదరాబాదు.

## వివిధ అంశాల వారిగా అభివృద్ధి చూపిన విద్యార్థులు ( ప్రతి అంశంలో మొదటి, రెండవ స్థానం పొందిన వారు)

| కాలం | | త్రైమాసిక పరీక్షల నుండి అర్ధవార్షిక పరీక్షల మధ్య | | | | | అర్ధవార్షిక పరీక్షల నుండి వార్షిక పరీక్షల మధ్య | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| అంశం | స్థానం | పదవ తరగతి | తొమ్మిదవ తరగతి | ఎనిమిదవ తరగతి | ఏడవ తరగతి | ఆరవ తరగతి | పదవ తరగతి | తొమ్మిదవ తరగతి | ఎనిమిదవ తరగతి | ఏడవ తరగతి | ఆరవ తరగతి |
| మొత్తం మార్కులలో | మొదటి | శివలింగం (67) | సాయిీశ్వర్ (53) | గంగ (51) | రాజేశ్ (5) | జగదీశ్ (6) | ఎం.రాజేశ్ (156) | డి.అరవింద్ (74) | జిశ్రీకాంత్ (86) | పి.గణేశ్ (69) | కే.ప్రవీణ్ (89) |
| | రెండవ | రాణి (63) | మహేశ్వరి (47) | యాదయ్య (22) | ఎవరూ లేరు. | ఎవరూలేరు | సి.నాగేశ్ (117) | బాబూమియా (55) | ఏ.రాజకుమార్ (68) | జిఅరుణ్ (64) | లూర్దుమేరి (80) |
| సబ్జెక్టుల సంఖ్య (పాస్ తో సంబంధం లేకుండా) | మొదటి | శివలింగం (5) (67) | సాయిీశ్వర్ (4) (53) | గంగ (5) | రాజేశ్ (2) (5) | జగదీశ్ (3) | ఎం.రాజేశ్ (6) (156) | డి.అరవింద్ (5) | జిశ్రీకాంత్ (5) (86) | పి.గణేశ్ (5) (69) | కే.ప్రవీణ్ (6) |
| | రెండవ | రాణి (5) (67) | శ్యాం (4) (28) | భాను సుప్రియ (3) | సి.జ్యోతి (2) (-3) | ప్రశాంతి (2) (-26) | బి.విజయలక్ష్మి (6) (101) | బాబుమియా (4) (55) | ఏ.రాజకుమార్ (5) (68) | జిఅరుణ్ (5) (64) | ఎం.మునిరాం (5) |
| పాసైన సబ్జెక్టుల సంఖ్య | మొదటి | కే.రజని (3) | పి.స్వాతి (3) | గంగ (1) (51) | రాజేశ్ (1) (257) | ఎవరూ లేరు | ఎం.నర్సమ్మ (3) (79) | బాబుమియా (3) | ఝాన్సీరాణి (2) (35) | పి.గణేశ్ (2) | కే.ప్రవీణ్ (1) |
| | రెండవ | రాణి (2) (63) | ఓం కార్తీక్ (2) | భావన పి. (1) (21) | భవాని (1) (78) | ఎవరూ లేరు | ఎం.మహేశ్ రెడ్డి (3) (67) | టి.అభిలాశ్ (2) (50) | డి.జ్యోతి (2) (15) | జిఅరుణ్ (1) (64) | లూర్దుమేరి (1) |

### కృతజ్ఞతలు

పదవతరగతి పాసైన పేద విద్యార్థులకు గత 5 సంవత్సరాలుగా ఆర్థికంగా సాయం అందిస్తున్న **శ్రీ సమీర్ కుమార్, సెయింట్ పాట్రిక్స్ హైస్కూలు, ఎల్.బి.నగర్ ప్రిన్సిపాల్** గారికి పాఠశాల తరఫున, ఉపాధ్యాయబృందం తరఫున కృతజ్ఞతలు.

### *Joke*

Mohan: Today I have changed my mind.
Rahul: Oh good! Does it work better than the old one?

------**U.padmasree**

### కృతజ్ఞతలు

ఉద్యోగ కాలంలోనూ, పదవీ విరమణ చేసిన తరువాతా, ఇప్పుడూ మన పాఠశాల విద్యార్థులకు, ఉపాధ్యాయ వర్గానికి ఇతోధిక సహాయాలను అందిస్తున్న...

1. శ్రీమతి రేఖాసక్సేనా, రిటైర్డ్ డిప్యూటి ఇఓ,
2. శ్రీమతి ఆర్.వసంతకుమారి, రిటైర్డ్ హెచ్.ఎం.,
3. శ్రీమతి రాజమణి, రిటైర్ఇంఛార్జ్ హెచ్.ఎం.,
4. టి.ఎస్.జెహోషెబా, రిటైర్డ్ఇంఛార్జ్ హెచ్.ఎం.,
5. శ్రీ ఆర్.చంద్రయ్య, రిటైర్డ్ ఎస్.ఏ.,

గార్లకు కృతజ్ఞతలు.


**నువ్వెంత కష్టపడి పనిచేస్తున్నావో చెప్పొద్దు. ఎంత పని పూర్తయిందో చెప్పు.**



డాన్స్‌మాస్టర్, ఇతర అధికారులతో **26-1-2008 రిపబ్లిక్ డే పరేడ్** లో పాల్గొనడానికి మన పాఠశాల నుండి స్టూడెంట్ ఎస్కార్టు టీచరుగా వెళ్ళిన శ్రీమతి డి.మహాలక్ష్మి గారు, విద్యార్థులు...1.బి.గౌతం కుమార్(8), 2.బి.అర్జున్(8), 3.ఎం.మండేలా(9),4.జె.సనిల్(9), 5.బి.యాదయ్య(8), 6.టి.పద్మ(9), 7.ఉషారాణి(9), 8.ఏ.సోని(9), 9.కే.రేణుక(9), 10.ఏ.భార్గవి(9), 11.ఎస్.శ్రావణి(9), 12.జి.కన్యాకుమారి(8) ఇంకా వారి స్నేహితులు.

**నా పాఠశాల ఓ అందమైన చదువుల గుడి**
**అందులో చెప్పే మా ఉపాధ్యాయుల మాట మా ప్రగతికి బాట.**

కే.రేణుక, తొమ్మిదవ తరగతి, బి గ్రూపు




**చేరండి** **ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల,** **చేర్పించండి**

**శాలిబండ** (తెలుగు మీడియం)

పంచముఖి హనుమాన్ మందిరం ఎదురుగా

లాల్ దర్వాజా, హైదరాబాదు.

పాతబస్తీలోని తెలుగుమీడియం ప్రభుత్వ స్కూళ్ళలో పేరు పొందింది. పేద, బలహీన వర్గాల వారికి అందుబాటులో ఉన్నత విలువలతో కూడిన మంచి విద్య కోసం *6 నుండి 10వ తరగతి వరకు బాల బాలికలను* చేర్పించండి.

## విద్యావికాసానికి తోడ్పడండి.

**విమర్శలంటే భయం వద్దు, ఎదురుగాలిలోనే గాలిపటం పైకి లేస్తుంది.**